సాహితీస్రవంతి

సీరియల్

విరిగిన విగ్రహాలు

మూలం : కిషన్‌చందర్

అనువాదం : శ్రీ పోలు శేషగిరిరావు, ఎం. ఏ.

యాభైనంవత్సరాలలో ప్రపంచం ఎంతగానో మారిపోయింది. ఆనాడు దేశం ఆంగ్లేయుల బానిసత్వంక్రింద నలిగిపోతూ వుండేది. ఆతరువాత మన దేశం ఆంగ్లేయుల బారినుండి బయట పడింది. స్వాతంత్ర్యం సంపాదించుకున్నది. అఖండ భారతం రెండు ముక్కలయిపోయింది. ఒకే దేశం రెండు దేశాలుగా మారిపోయింది. హిందుస్థాన్—పాకిస్థాన్. పద్దెనిమిది సంవత్సరాల వరకూ హాజీపీర్ ప్రాంతం. ఆజాద్ కాశ్మీరులోని భాగంగా ఏలువబడుతూ వచ్చింది. హాజీపీర్‌మీద పాకిస్థాన్‌వారి ఆకు పచ్చ జెండా యెగురుతూ వచ్చింది. అయితే ఇటీవల కొద్ది రోజుల క్రితం భారతీయ సైనికులు హాజీపీర్‌ను స్వాధీన పరచుకొని విజయం సాధించినట్లుగా అనేక చిత్రాలు పత్రికల్లో కన్పిస్తున్నాయి.

ఈ చిత్రాలలోని హాజీపీర్‌కూ యాభై సంవత్సరాల నాటి హాజీపీర్‌కూ భేదమే కని పించడంలేదు. ప్రపంచంలో ఈ యాభై సంవత్సరాలలో యెన్నో మార్పులు వచ్చాయి. కాని హాజీపీర్‌లో మార్పే కన్పించడంలేదు. ఈ చిత్రాలలో యెదుగు బొదుగు లేకుండా వున్న అదే హాజీపీర్ కన్పిస్తూవుంది. అదే కసువు, అదేరోయి, అదే దర్గా, అదే పురాతన శిథిలం, కూలిపోయిన మట్టిగోడలతో పూర్తిగా శిథిలమైపోయిన అదే పూరిల్లు. అవే కందరగాడిదలు, అవే ప్రయాణ సౌకర్యాలు, అదే స్థితిలో వున్నారు రైతులు. అప్పటిమాదిరిగానే నిరిగిన చొక్కాలు తొడుక్కుంటూ వున్నారు. ఈ నాటికీ వారి కార్యక్రమం చెప్పులు లేవు. హాజీపీర్ ప్రజలు అప్పటి మాదిరిగానే ఆకలితో మాడుతున్నారు. తిండికీ. గుడ్డకూ ముఖంవాచి వున్నారు. వారు ఈ నాటికీ చేతులు చాపే స్థితిలోనే వున్నారు.

"మాకు కావలసింది రావల్సింది కాదు. రొట్టెలు చేసుకొనడానికి గోధుమపిండి కావాలి. కసీసం మొక్కజొన్న పిండి అయినా కావాలి. మాకు తిండిపెట్టండి. మాకు బెల్లం పెట్టండి. కసీసం ఉప్పు అయినా పెట్టండి. ఉప్పు, ఉప్పు, ఉప్పు!" అయితే ఆ గూజర్ జాతివారి శవం యింకా ఆ కందకంలోనే పడి కుళ్ళుతూ వుంది?

చిరిగి చిల్లులు పడి పీలికలై పోయిన పాత మిలిటరీ కోటు తగిలించుకొని వున్న సర్వర్ ఖాన్ ఏర్పాటు చేస్తూనే వున్నాడు. "అయ్యా, నాకు యిద్దరు భార్యలు వున్నారు. పాకిస్థాన్ కెప్టెన్ ఆ యిద్దరినీ బలవంతంగా నా యింటి నుండి సైనిక శిబిరాలకు అమాంతంగా యెత్తుకొనిపోయేవాళ్ళు."

సర్వర్‌ఖాన్ అబద్ధమాడుతున్నాడనే అనుకుందాం! కాని చిరిగిపోయిన అతని బట్టలు అబద్ధం చెప్పడంలేదే? అంతా కూట్లుపడిపోయిన అతని ఆరకోటు అబద్ధం చెప్పడం లేదే? తిండికి ముఖంవాచి, రొట్టెముక్క కోసం దీనంగా చూపే అతని చేతులు అబద్ధం చెప్పడంలేదే? ఆకలిగొన్న అతని చూపులు అబద్ధం చెప్పడంలేదే? ఆశతో నోరు విప్పి అడుగుతూ తెరచుకున్న అతని అధరాలు అబద్ధం చెప్పడం లేదే? తిండి కోసం, పిండికోసం, కసీసం ఉప్పు కోసం అల్లాడి పోతున్న అతని దురవస్థ అబద్ధం చెప్పడంలేదే?

సెక్యూరిటీ కౌన్సిలు మీటింగును ఒక్కసారి హాజీపీర్ లోయకు ఆహ్వానిస్తే బాగుంటుననిపిస్తుంది. నేను వారికి స్వాగతమివ్వడంకోసం. తీరని దారిద్ర్యపు జూటాలు దూసుకపోయి పూర్తిగా తూట్లుపడిపోయిన మా సర్వర్‌ఖాన్ కోటును, అంతా చిరిగి చిల్లులు పడిపోయిన అతని ఆరకోటును హాజీపీర్ బాబా దర్గార, ఆకులు రాలిపోయి దైన్యంగా నిలబడివున్న ఆ చెట్టుమీద యు. యన్. ఓ. జెండాలాగా తగిలిస్తాను. అప్పుడు మిమ్మల్ని అడుగుతాను:

ఏ ముఖం పెట్టుకొని మీరు హాజీపీర్ మీద హక్కుగలదని చెప్పుకోగలరు? ఏనాడైనా మర్యాద్దీన్ దుఃఖాన్ని అర్థం చేసుకున్నారా? ఎన్నడైనా అతని మొర ఆలకించారా? రావల్పిండిలోని రండీ బజారులో మీ సైనికులూ, సర్దారులూ సరదాకోసం నిర్వహించిన సైదాబీబీని ఆపె తండ్రి దర్గారకు పంపించగలిగారా? పంపించడానికి ప్రయత్నించారా? ఏనాడైనా హాజీపీర్ అడవదుచుల ఆర్తనాదం వినిపించుకున్నారా; ఆకలితో మలమల మాడే హాజీపీర్ రైతుల ఆక్రందనాలు మీకు వినిపించాయా? తిండిలేక రొట్టెలు కాల్చుకుందామంటే పిండిలేక, యెక్కడో దొరికిన ఒక చిన్న రొట్టె ముక్కను యెన్నో ముక్కలుగా చేసుకొని, యెంతో మంది పంచుకొని, తినీ తినక అర్థాకలితో అలమటించడం చూశారా? ఆ రొట్టెముక్కమీద ఒక్క ఉప్పుగల్లు పెట్టగలిగారా? ఆ ప్రాంతంలో ఉప్పు ధర బంగారం ధరకన్న మించి పోయినట్లున్న సంగతి గమనించారా? ఆ ప్రాంతంలో నివసించే పేద ప్రజలు ఉప్పును బంగారం కంటె భద్రంగా దాచుకుంటున్నసంగతిగ్రహించారా? ఇంకా మీరు హాజీపీర్‌మీద హక్కుగలదని యే ముఖం పెట్టుకొని చాటించగలరు? ఎవరిది యీ హాజీపీర్? హాజీపీర్ మాసర్వర్ ఖాన్‌ది. గులామ్ రసూల్‌ది, కృష్ణవందర్‌ది, నేను హాజీపీర్ దిన్నను. నేను కృష్ణ చందర్‌ను, నేను హాజీపీర్ దర్గా మీది మట్టిని గిల్లుకొని తిన్నాను. హాజీపీర్ బాబాను అభిమానించాను. హాజీపీర్ దర్గాను ఆదరించాను. అక్కడ ఆకులు రాలిపోయి దీనంగా నిలబడివున్న ఆ చెట్టు దైన్యాన్ని అర్థం చేసుకున్నాను. అసూయా, పుప్పులూ లేకుండా నగ్నంగా వుండిపోయిన దాని కొమ్మలలో దాగి వున్న దుఃఖాన్ని చూశాను, అదుఃఖాన్ని ఆకని విచ్చలవిడి నా హృదయంలో భద్రపరచుకున్నాను. మీరు పదైనిమిది సంవత్సరాలపాటు హాజీపీర్‌మీద ఆకుపచ్చజెండా యెగరవేశారు. అందులో సందేహంలేదు. కాని మీ ఆకుపచ్చజెండా యెగురుతూ వున్నంతసేపూ పద్దెనిమిది సంవత్సరాలు హాజీపీర్ లోయల్లో వచ్చికయిన పెరగలేదు. హాజీపీర్ లోయ ఆనాడున్నట్లుగానే యీ నాటికీ పంచమీదుగానే పడివుంది. హాజీపీర్ భూములకు నీటి వసతులైనా కల్పించిన పాపానపోలేదు. ఆ భూములు యీనాటికీ మంచు దీవ్లుగానూ, ఇంజరులుగానే వుండిపోయాయి.

రెండు వందల సంవత్సరాలు
శూన్యం.
యాభై సంవత్సరాలు
శూన్యం.
పద్దెనిమిది సంవత్సరాలు
శూన్యం.

అక్కడ నివసించే ప్రజలందరూ "లా ఇలా లిల్లిల్లాహ్, మహమ్మద్ ఉర్ రసూలిల్లాహ్" అంటూ ముస్లిం మతంయొక్క మూల మంత్రాన్ని పఠించేవారే. వారందరూ మమ్లుకతేఖుదాదాద్ (అల్లాఇచ్చిన రాజ్యం)లో కలిసినవారే. వారందరూ ముస్లిములే. కాని వారికి ఉప్పు లేదు. వారందరూ ముస్లిములే. కాని వారికి బట్టలులేవు. వారందరూ ముస్లిములే. కాని ముస్లిములయివుండికూడా వారి కన్యల గౌరవం సురక్షితంగా లేదు.

బహుశా అందుచేతనే నేను ఊహించిన దేవుడు ముస్లిముల అల్లాకాదు, హిందువుల ఈశ్వరుడూ కాదు. నేను ఊహించిన దేవుడు ముస్లిం రాజ్యమూ కాదు, హిందూ రాజ్యమూ కాదు. నేను ఊహించిన దేవుడు లవణదేవుడు. అంటే ఉప్పుదేవుడు. ఆ దేవుణ్ణి ప్రత్యేకంగా పూజించవలసిన పని లేదు. ఆ దేవునికోసం పనిగట్టుకొని నమాజు చదువవలసిన పనిలేదు. ఆ దేవుణ్ణి ఉప్పుగల్లు లాగా చప్పరించవచ్చు. ఆ దేవుణ్ణి రొట్టె ముక్కలాగా నమలవచ్చు. ఆ దేవుణ్ణి అన్నం ముద్దలాగా మ్రింగవచ్చు. మన యీ దేవుణ్ణి యీ విధంగా నోట్లో వేసుకుని చప్పరిస్తే అతడు మన శరీరంలోనూ, మన ప్రాణంలోనూ, అందులోని ప్రతి అణువులోనూ యిమిడి పోతాడు. అప్పుడు మన శరీరంలోని ప్రతి అణువూ అతని పట్ల కృతజ్ఞతను వెల్లడిస్తూ ఉండగలదు: అప్పుడు ఆ దేవుడు మన చూపులో చూపుగా, శ్వాసలో శ్వాసగా కలసిపోతాడు. మన రక్తంలో రక్తంగా మన నాడుల్లో పరుగులుతీస్తూ సంచరిస్తూంటాడు. మనం పనులు చేసుకుంటున్నప్పుడు. కాళ్లు చేతులు కదిలిస్తున్నప్పుడు, పరస్పరం చెట్టపట్టాలు పట్టుకుంటున్నప్పుడు, ప్రేమించుకుంటున్నప్పుడు అతడు నిత్యం మన మధ్య ఉప్పుమాదిరిగానే ఉండిపోతాడు ..... ఓ హాజీపీర్! ఓ హాజీపీర్!!

3
అలియాబాద్

హాజీపీర్ కసుపులో క్రిందికి దిగిపోగానే, ఆకాశాన్ని తాకుతున్నట్లున్న హాజీపీర్ పర్వతాల ప్రక్కగా అలియాబాద్ అడవి తగులుతుంది. సాధారణంగా యీ అడవిలో వేటాడటానికి వీలులేదు. కర్రెలు కొట్టుకొనడానికి వీలులేదు. అందులోని కలపనుగానీ, కర్రెలనుగానీ కంట్రాక్టుకు కూడా యివ్వరు. ఈ రకమైన అడవిని రిజర్వు ఫారెస్టు అని పిలుస్తారు. నిజానికి అలియాబాద్ అడవి అందులో తిరిగే జంతువులను ఓ పెద్ద క్రీడాస్థలంగా ఉపయోగపడుతూవుంది.

దట్టంగా వున్న యీ అడవిలో పగలు కూడా రాత్రిమాదిరిగానేవుంటుంది. కర్పూరం దాల్చిన చెక్కలాంటి సుగంధ ద్రవ్యాల నిచ్చే రకరకాల చెట్లు అడికంగా కన్పిస్తూ వుంటాయి. కాపూచెట్లు, బియాండ్‌చెట్లు కూడా విరివిగానే వున్నాయి. దేవదారు వృక్షాలు మాత్రం అక్కడక్కడ అరుదుగా కన్పిస్తూ వుంటాయి. అనేక వృక్షాలు గుబురుగానూ, దట్టంగానూ పెరిగివున్నాయి. వాటి మీదుగా అనేక రకాల పూలతీగెలు అల్లుకుంటూ పోయాయి. ఓ వృక్షం మీదినుంచి మరో వృక్షం మీదికి అల్లుకుంటూ పోయిన ఆ పూలతీగెలు ఆకుపచ్చని గొడుగుల్లాగా చాలా దూరం వరకు వ్యాపించి పోయాయి. గుమ్మటాలలాగా విస్తరించుకున్న ఆ చెట్ల గుబురులూ, ఆ పూలతీగెలతో యేర్పడిన ఆకుపచ్చని గొడుగులూ చూస్తుంటే అడవిఅంతా వేలకొలది స్తూపాలతోనూ, గోపురాలతోనూ కళకళలాడుతూ ఆకుపచ్చని రంగులో మునిగి తేలుతున్న ఓ పెద్ద భవనంలాగా కన్పిస్తూంటుంది...అయితే ఆ భవనం మానవులది మాత్రం కాదు, అది జంతువుల క్రీడా మందిరం.

అలియాబాద్ అడవిలో బూడిద రంగు చారలు గల చిరుతపులులు కూడా తిరుగుతూ వుంటాయి. బస్ లాంటి ముక్కులు గల నల్లని ఎలుగుబంట్లు కూడా అడవి ద్రాక్షతీగెల చాటుగా తేనె తుట్టెలను వెదుక్కుంటూ యెగబడుతూంటాయి. కొమ్మలపై కెత్తుకొని అహంకారంతో తిరిగే కుప్పులు కూడా యిక్కడ కనబడుతుంటాయి. మెత్తని మృదువైన శరీరం గల లేళ్ళనూ, వికారంగా వున్న వాటి కళ్ళనూ చూస్తుంటే గతించిపోయిన ప్రణయ గాథలు జ్ఞప్తికి వస్తుంటాయి. పచ్చగా పెరిగిన మెత్తని గడ్డి, దానిమీద చిక్కగా అల్లుకుపోయిన రకరకాల పూలతీగెలూ, ఆ నేలమీద పచ్చని తివాసీలు వరచినట్లుగా వుంటాయి. అప్పటప్పట వికసించిన బంగారు రంగుల కనుమూలలో ముప్పుటగా కన్పించే ఆ పాసీలు రత్నకంబళ్లను గుర్తుకుతెస్తుంటాయి. అక్కడ తిరిగే అడవి కోడిపుంజులు హాయిగా ఆనందంతో మునిగి తేలుతుంటాయి. వాటి తలమీది జుట్టుకూడా చాలా ఆకర్షణీయంగా వుంటుంది. అవి తల పైకెత్తుకొని మెల్లమెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ పరాదుచేస్తుంటాయి. నేను నా జీవితంలో అడవి కోడిపుంజుకన్న అందంగావున్న మరో పక్షిని చూడలేదు. తలమీదిజుట్టులో అదికూడా ఓ నెమలి మాదిరిగానే వుంటుంది. దాని మెడ చుట్టూ వ్యాపించి వున్న యెరుపు రంగు యెరని మఫ్లర్ చుట్టుకున్నట్లుగా వుంటుంది. దాని రెక్కల మీదవున్న అకు పచ్చ, యెరుపు, నీలిరంగుల త్రివేణీ సంగమాన్ని చూస్తూ వుంటే చూపులు నిలువలేక ఆ సంగమం మీదనూ నున్నగా జారిపోతూ వుంటాయి. సన్‌హోలా (మగ) సన్‌హోలీ (ఆడ) అనే పక్షులు యీ అడవి కోడిపుంజుకు అన్న చెల్లెళ్లుగా వుంటాయి. అయితే అడవి కోడిపుంజు నేలమీద తిరుగుతుంది. సన్‌హోలా, సన్‌హోలీఅనే పక్షులు వృక్షాలకొమ్మలమీదే తమ నివాసాన్ని యేర్పరచుకుంటాయి. వాటి రెక్కలు యెంత అందంగా వుంటాయో వాటి స్వరం కూడా అంత అందంగా వుంటుంది. ప్రకృతి యీ రెండు గుణాలూ యే ఒక్కరికీ సమకూర్చదని అంటూ వుంటారు. అందమైన ఆకారాన్నిస్తే అందమైన స్వరాన్నివ్వదు. అందమైన స్వరాన్నిస్తే అందమైన ఆకారాన్నివ్వదు. కాని ప్రకృతి సన్‌హోలా, సన్ హోలీ అనే పక్షులకు యీ రెండు గుణాల్ని సమకూర్చింది.

అడవిలో ఈ రెండు పక్షులూ కోడి తోడుగా రెక్కలు చాపుకొని యెగురుతూ వుంటాయి. అలా యెగురుతూ అవి పాడుతుంటే వాటి స్వరమే ఇంద్రధనుస్సుగా మారిపోయిందా లేక ఇంద్రధనుస్సే సంగీత స్వరంలో యిమిడిపోయిందా అనిపిస్తుంది. అడవిఅంతా రకరకాలైన పుష్పాల సువాసనలతో గుమగుమలాడుతూ వుంటుంది. ఈ పుష్పాలు విరజిమ్మే సుగంధం కన్న కర్పూరవృక్షాల సౌరభం మరింతగా గుమగుమలాడుతూ మత్తెక్కిస్తుంది. ఆ సువాసనలు అందాల బరిజెల కోరచూపుల్లాగ అడవిలో ప్రతిమూలకూ చొచ్చుకుపోతాయి. ఆ కర్పూరపు వృక్షాలమీదుగా గాలి వీచినప్పుడు వాటిమీద వేలాడిగా వ్రేలాడుతున్న పత్రగుచ్ఛాలు సరసరా కదులుతూ, గలగల మ్రోగుతూ, సరిగపలు పలుకుతూ కమ్మని సంగీతాన్ని వినిపిస్తాయి. అటువంటి సంగీతాన్ని యింతవరకు యే సంగీత విద్వాంసుడుకూడా వినిపించి యుండడు. అంతటి మధురమైన సంగీతాన్ని సృష్టించడం మానవమాత్రులైన కళాకారులకు సాధ్యం కాదేమోననిపిస్తుంది. ఆ సంగీతం విచిత్రంగానూ, విలక్షణంగానూ, వుంటుంది. ఆ సంగీతంవింటుంటే మనసులో రకరకాలైన భావాలు ఉదయిస్తూ వుంటాయి. మనసులో ఓ విధమైన పట్టుదల యేర్పడుతుంది. సంతోషం కలుగుతుంది, సంతాపం కలుగుతుంది. కష్టసుఖాలు రెండూ కనిపిస్తాయి. ఓవైపు బాధ కలుగుతుంది, మరోవైపు ఆనందం లభిస్తుంది. ఆ సంగీతం అనేక స్మృతులను జ్ఞప్తికి తెస్తుంది. మనం చూడనటువంటి భవిష్యత్తును కూడా మన కళ్ళముందుకు తెచ్చిపెడుతుంది. ఇదివరికెన్నడూ చూడని కళ్ళనూ, ఆ కళ్ళల్లో కన్పించే ఆశనూ, అభిలాషనూ మన కళ్ళముందుంచుతుంది. ఒక్కొక్కప్పుడు ఆ సంగీతం అనేక వందల నదులు సముద్రంవైపుకు ప్రవహించి పోతున్నట్లుగా భోరున వినిపిస్తుంది. ఒక్కొక్కప్పుడు చాలా నెమ్మదిగా ఓ చిన్నకోరిక హృదయాన్ని తడుముతున్నట్లుగా కదులుతూ గిలిగింతలు పెడుతుంటుంది. అలియాబాద్ అడవి మానవకల్పితమైన మతం కన్న, అతడు సృష్టించుకున్న మతద్వేషం కన్న చాలా పురాతనమైనది. అక్కడకు చేరగానే మనకు ఆదికాలం నాటి శాంతి లభిస్తుంది. ఆ కర్పూర వృక్షాన్ని కౌగలించుకొని, రెండు కళ్లు మూసుకొని ఆ వృక్షంమీదుగా ధ్వనించే ఆ సంగీతాన్ని వింటుంటే, నేనుకూడ ఓ వృక్షంగా మారిపోయానేమోననిపించింది. నా శరీరమంతా ఓ వృక్షం అయిపోయినట్లుగా, దాని కాళ్లు విస్తరించినట్లుగా, ఆ కాళ్లన్నీ ఆకులతో నిండిపోయినట్లుగా, గుబురుగా వున్న ఆ పత్రగుచ్ఛాలు గాలికి కదులుతూ ఊయలలూగుతున్నట్లుగా, నా శరీరం నుంచి మధురమైనసంగీతం ధ్వనిస్తున్నట్లుగా అనిపించింది. ఒకప్పుడు నేనుకూడా ఆ వృక్షంలోని భాగమైనట్లుగా, తరువాత ఆ వృక్షం నుంచి తెగి బయట పడినట్లుగా, ఆ అడవికి దూరమైపోయినట్లుగా అనిపించింది.

అయితే మానవుణ్ణి మళ్ళీ అడవులకు వెళ్ళమని చెప్పడంలేదు. కాని అటువంటి అడవులను సురక్షితంగా వుంచవలసినబాధ్యత అతనిమీద వుంది. అందులోకి అడుగుపెట్టే టప్పుడు అతడు తన తుపాకిని బయటపారేసి ప్రవేశించాలి. చెప్పులుకూడా బయటనే విడచి అందులోకి ప్రవేశించాలి. ఆ ప్రదేశాలుకూడా మందిరాలు, మసీదులు మాదిరిగానే పవిత్రమైన స్థలాలు.

అలియాబాద్ హృదయంలో యెత్తుగానూ, చదరంగానూ ఉన్న మైదానంలో ట్రావెలర్సు బంగాళా ఒకటి నిర్మించబడివుంది. హాజీపీర్ నుంచి వస్తున్నా, పుంఛ్‌నుంచి వస్తున్నా ఇరువైపులనుంచీ అర్ధచంద్రాకారంగావున్న ఆ ట్రావెలర్సు బంగాళా దగ్గరకు చేరుకోవలసి వుంటుంది. అడవి మధ్యలో ఆ మలుపు తిరగగానే గుబురుగా పెరిగిన చిక్కని వృక్షాల మధ్యగా చక్కని ట్రావెలర్సు బంగాళా ఒక్కసారిగా మనసులో మెదిలిన స్వప్నంలాగా మనకు కనిపిస్తుంది. ఈ ప్రాంతాలలోవుండే ట్రావెలర్సు బంగాళాలలో సాధారణంగా రెండేసి బెడ్‌రూములు మాత్రమే వుంటాయి. కాని యీ ట్రావెలర్సు బంగాళా మాత్రం చాలా పెద్దది. ఇందులో ఆరడజనుకుపైగా బెడ్‌రూములు వున్నాయి.

ఒకానొకప్పుడు ఒక ఇంగ్లీషు గవర్నరు అలియాబాద్ రిజర్వుఫారెస్టు యొక్క ప్రఖ్యాతిని విని, అడవి జంతువులను వేటాడటానికి అక్కడకువచ్చాడనీ, అతడికాలకు చిహ్నంగా ఆ ట్రావెలర్స్ బంగాళా నిర్మించబడిందనీ, చెపుతూ వుంటారు. అలియాబాద్ అడవిలో అతడు అయిదురోజులు మకాం చేశాడట. ఆ గవర్నరుగారి అయిదురోజుల మకాంకు జ్ఞాపకార్థంగా, రిజర్వుఫారెస్టుగావున్న అలియాబాద్ అడవి మధ్యలో అంత అందంగా వున్న ఆ ట్రావెలర్సు బంగాళా నిర్మించబడిందని చెపుతూ వుంటారు.

ఇతరచోట్ల వుండే ట్రావెలర్సు బంగాళాలు ఆ ప్రదేశాలకు, ఆ దృశ్యాలకు అందాన్ని తెచ్చిపెట్టేవిగా వుంటాయి. కాని అలియాబాద్‌లోని యీ ట్రావెలర్సు బంగాళా సరిగా అడవి మధ్యలో వుండి, బిగించివట్టిన విడికిలిలాగా భయపడుతున్నట్లుగానూ, బాధపడుతున్నట్లుగానూ కనిపిస్తుంది. అడవిలోకి వచ్చి పడినందుకు సంకోచిస్తున్నట్లుగా వుంటుంది. ఆ ట్రావెలర్సు బంగాళాను చూస్తూంటే అక్కడికి వచ్చిపడిన నేరానికి శిక్ష అనుభవిస్తున్నట్లుగా వుంటుంది. ఆ బంగాళామీదా, దాని వరండాలకు కప్పిన రేకులమీదా అనేక వృక్షాల శాఖల ఆక్రమణ జరుపుతున్నట్లుగా వున్నాయి. పగటిపూట కూడా ఓ విచిత్రమైన స్తబ్ధత వ్యాపించి వుంటుంది.

ఇక రాత్రిపూట అలియాబాద్ అడవి ఆ బంగాళా తనదే నన్నట్లు, దానికి చుట్టూ గోడలే లేనట్లు, ఆ గోడల మధ్య వున్న గదులలో కూడా తనదే రాజ్యమన్నట్లు తన ఉనికినీ, తన వ్యక్తిత్వాన్నీ ప్రదర్శిస్తూ వుంటుంది. నేను ఆ బంగాళాలోకి అడుగుపెట్టినప్పుడల్లా ఎవరి ఇంట్లోకో బలవంతంగా జొరబడి వచ్చినట్లనిపించేది.

ఈ ట్రావెలర్సు బంగాళాకు వెనుకగా పుంఛ్‌కు వెళ్ళే దారిప్రక్కగా ఒక కొండ కాలువ ప్రవహిస్తూ వుంటుంది. ఆ కాలువలో అడ్డుకట్టలు కట్టి దానిని రెండు చెరువులుగా యేర్పాటు చేసుకున్నారు. ఒక చెరువులో జంతువులూ, మరో చెరువులో మనుషులూ నీరు త్రాగుతూ వుంటారు. ఈ రెండు చెరువులు చాలా దగ్గరగా ఒకదానికొకటి అనుకొనివుంటాయి. కంచరగాడిద ఒక చెరువులో నీరు త్రాగుతూవుంటే, దాని యజమాని దానికళ్లెం చేతుల్లోనే వుంచుకొని, దాని నొక కంట కనిపెడుతూనే మరో చెరువులో నీరు త్రాగుతూ వుండవచ్చును. ఆ నీరు చాలా చల్లగా వుంటుంది. కాని హాజీపీర్ దగ్గర లభించే నీరు వున్నంత తియ్యగాగాని, వల్చగాగానీ వుండదు. ఈ నీటిలో గూడా ఓ విధమైన ఉదాసీనత మిళితమై యున్నట్లుగా కనిపిస్తుంది.

హాజీపీర్‌నుంచి పుంఛ్‌వైపుకు వెళ్ళుతున్నా, పుంఛ్‌నుంచి హాజీపీర్‌వైపుకు వెళ్ళుతున్నా మధ్యలో అలియాబాద్ అడవి తగులుతుంది. అందుచేత యీ దారిన సంవత్సరం పొడుగునా బాటసారులు తిరుగుతూనే వుంటారు. వారు అలియాబాద్ ట్రావెలర్సు బంగాళాలో విశ్రమిస్తూ వుంటారు. ప్రయాణీకుల సౌకర్యంకోసం యీ బంగాళాలో ఒక చిల్లర దుకాణం కూడా వుంది. ఆ దుకాణం యజమాని కాశ్మీర్‌లోని భోజాతికి చెందిన వ్యక్తి. అతని పేరు అహద్‌జా. ఇంకా ఆ బంగాళాలో అల్లాదిత్తా, అలీబహదూర్, ఖుదాబఖ్ష్ అనే ముగ్గురు చౌకీదారులు వున్నారు. సర్దార్‌ఖాన్ అనే ఒక నౌకరు వున్నాడు. గంగారామ్ అనే వంటవాడు ఒకడున్నాడు.

ఆ వంటబ్రాహ్మణుని భార్య పేరుసావిత్రి. అతనికి ఒక్కడే కొడుకు. అతడి పేరు రామ్ దత్తా. గంగారామ్ తన కుటుంబంతో ఆ బంగాళాలోనే నౌకర్లకు వ్రత్యేకించిన భాగంలో వుండేవాడు. ఆ బంగాళాకు నలువైపులా అడవి మాత్రమే కనిపిస్తూ వుంటుంది. అనేక మైళ్ళ వరకు ఊరుగానీ, పల్లెగానీ, ఒక్కటి కూడా కన్పించదు. ఆ ప్రదేశం నాకు బాగా నచ్చింది. అలియాబాద్ అడవిలో వుండే జంతువులు హాయిగా, నిర్భయంగా అపాయంలేని జీవితాన్ని గడుపుతూ వుంటాయి. అలియాబాద్ అడవిని చూచిన మ్రుడల్లా తరచుగా నా మనస్సులో ఒక ఆలోచన కలిగేది. జంతువులే కాకుండా మనుషులకు కూడా యిటువంటి రిజర్వు ఫారెస్టు

(మిగతా 8 వ పేజీలో)

ప్ర యా ణం



— పి. బాలయ్య

తెలుగుతల్లి ఆవేదన

శ్రీ పూలకుంట సంజీవులు

తల్లి ఒక్కతె గదర
తరమైన మారదే?
పుట్టింది పెరిగింది
ఒక ఇంటిలో గదర?
ఉభయులకు శత్రువు
ఒక్కడే నటగదర?
చేయి చేయి కలపరా
నా తండ్రి
శత్రువులు నగుతారురా ||-
ఆకలీ – దప్పులతో
అలమటించిన ప్రజలు
కోటాను కోట్లు నీ
కొరకు చూస్తున్నారు
నాయకత్వం మీది
నడిపించు ప్రజలను
ఎన్నికలో కాంగ్రెస్‌ను
మన్నుతినిపించురా!
జాతిమొత్తం మీదిరా
నా తండ్రి
మీపీపు నుంటుందిరా ||-
మార్గాలు వేరైన
మజిలీలు మారినా
కడకు లక్ష్యం బొకటె
గదర? కాదంటారా?
ఆశయాలొకటైతె
ఆవేశమేలరా?
తగదురా తగవులు
తరుగు మీ బలగాలు
జాతికే అవమానమూ
నా తండ్రి!
దేశమే 'వెలి. వేయునూ' ||-
ఆనాడు నైజాము
ఘోర సంగ్రామాన
రజకార్ల దునుమాడి
క్షామి పంచేవేళ
బరువులూ – బాధ్యతలు
ఇరువురు పంచుకొని
ఒకరు కన్నీళ్లు
ఇంకొకరు తుడిచారే??
ఒకరి రక్షణకు
ఇంకొకరు బలియైనట్టి
మమకారమేమాయెరా
నా తండ్రి
ఏ 'మాయ' మిమ పూనెరా?-
మాకంటి పాపలు
మా చంటి పాపలే
ఉగ్గు పాలిచ్చాము
ఉభయులను పెంచాము
ఎవరెవరి త్యాగాలు
ఎక్కువని అడిగేరా!
ఎవరిబల మెక్కువని
చెప్పమని అడిగితిరా!
ఈ నాటి మీచరితరా
నా తండ్రి
ఆ నాటి ఐక్యతేరా ||-
సిద్ధాంత చీరికలు
వద్దురా ఈ వేళ
గద్దె దింపాలిరా
కాంగ్రెసు పెద్దలను
కూడు గుడ్డలులేక
గోడాడు ప్రజలకై
ఉభయ బలగాలను
ఒడ్డండిరా – త్వరగా
ఇంతకంటే ఆశయం
నా తండ్రి
ఈ వేళ ఏ ముందిరా ||-

ప్రబంధాల్లోని శృంగారసాహిత్యం

ప్రబంధాలలో శృంగారం అని ప్రత్యేకంగా పేర్కొన నక్కరలేదు. ఎందుచేతనంటే ప్రధానంగా మనకి ప్రబంధాలలో లభించేది శృంగారరసమే. ఇందున సమాజపరమైన కారణా లున్నాయన్న సంగతిని మాత్రం మనం గుర్తుంచుకోవాలి.

సాధారణంగా ఏ ప్రబంధమైనా ఒక రాజుగారికో, మంత్రిగారికో, దండనాధునికో అంకితం కావడమనేది యాదృచ్ఛికం కాదు. నిజమే. పోతనామాత్యునివంటి భాగవతులు భగవంతునికి మాత్రమే తమ కావ్యం అంకితమిచ్చారు. కాని పోతన అడుగడుగుల్లో పోయినవా రెంతమంది?

కవితకు ఆలంబనము

పోతన నాటికింకా ప్రబంధం అనేది ఒక ప్రత్యేక సాహిత్య రూపంగా పరిణతి పొందలేదు. కాని నన్నయ భట్టారకుని నాటినుండి ప్రతికవీ ఏదో ఒక ఆశ్రయాన్ని అంటుకొని జీవించినవాడే. ఆలంబనం లేకపోతే కవితా, వనితా, లతా జీర్ణించి పోతాయన్నది పెద్దలమాట. తమ్ము పోషిస్తున్న మహారాజుల అభిరుచులను, అభిమతాలనూ తమ గ్రంథాల్లో ప్రతిఫలింప జేశారంటే అందాకా కవులను మనం తప్పుపట్ట నక్కరలేదు.

ప్రథమ రచనలు

ప్రారంభాలు వెతుక్కోవడం కష్టమే. తెలుగులో మొట్టమొదటి ప్రబంధం ఏదంటే ఇదమిత్థమని చెప్పలేం. ఎర్రాప్రగ్గడకవి ప్రబంధ పరమేశ్వరుడనే బిరుదు ఉంది. కాని అతడు వ్రాసినవి పురాణాలు. ఇతిహాసాలు, అలాగే నాచన సోమనాథుడు నవీన గుణనాథుడు. అయన రచనల్లో ప్రబంధపు పోకడలు పుష్కలంగా కనపడుతాయి. అదే విధంగా శ్రీనాథుని నైషధ కావ్యాన్ని ఒక ప్రబంధమనే చెప్పవచ్చు. వీరంతా తదనంతర లాక్షణికులు నిర్వహించిన ప్రబంధానికి మేలుబంతులు సమకూర్చినవారే. వీరందరి కన్నా ముందు సత్వంతాలు ప్రారంభించిన వాడు తిక్కన సోమయాజి.

రాచరిక వ్యవస్థ, వ్యావసాయకం నాగరకత, చాతుర్వర్ణ సమాజం, ఒక వెయ్యి సంవత్సరాల చరిత్రగల తెలుగు దేశంలో యీ కళాద్రవ్య తొలిరోజుల దాకా ఇలాగే సాగింది. తిరుపతి వేంకటేశ్వర కవుల శ్రవణానందం తెలుగులో అభిప్రబంధం అని. నా ఉద్దేశం ప్రకారం తెలుగులో మొదటి ప్రబంధం ఏది? ఊహించి మాత్రం చెబుతున్నాను.

నా ఉద్దేశం ప్రకారం తెలుగులో మొదటి ప్రబంధం మనుచరిత్ర. మరో దురుద్దేశం కూడా చెప్పనా? అందులో మొదటి మూడాశ్వాసాలేమనుచరిత్ర,అల్లసానివాని అల్లికజిగి బిగిఅని ఆయన కవిత్వంలోఅందరూ మెచ్చుకొనే లక్షణం నాలుగో ఆశ్వాసం నుంచీ అందరికీ అందుబాటులో లేనంతగా దిగుమఖం పట్టిందేమో అని నా అనుమానం.

"రాతిరియం బవల్ మరవురాని హొయల్" కావాలన్నాడాయన కవిత్వంలో. శిక్షిత కుసుమ పేశల సుధామయోక్తులు తన నుండి కృష్ణదేవరాయలు కోరుకున్నట్లు ముందుగానే తెలియజేశాడు. మనం కోరుకునేవీ అవే. శ్రీనాథుల ప్రభావం ఉన్నా అవ్యంగా స్వకీయమని చెప్పదగ్గ శైలిని సంతరించుకున్నది అతని కవిత.

మనుచరిత్ర

మార్కండేయ పురాణంలోని నాలుగైదు పుటలు మించని కథను తీసుకొని ప్రతిపద్యం హృద్యంగా అల్లసాని పెద్దన్న మనుచరిత్రను ఆవిష్కరించాడు.దీనికి వరూధినీప్రవరాఖ్యుల ప్రేమకథ ప్రధానవస్తువు. ముందుగా మనం అనుకున్న మూడాశ్వాసాల ప్రబంధంగురించే నేను ముచ్చటిస్తున్నాను. వీరిలో వరూధిని దేవకాంత. ప్రవరుడు మానవ మాత్రుడు. దివ్య శ్రీ కాబట్టి మానవులను కట్టిపెట్టే నీతి నియమాలు ఆమెను బంధించవు.

వరూధిని వ

నర్తనకథ

నటరాజ రామకృష్ణ

చిన్నారిలోకానికి ఉద్దేశించి నటరాజ రామకృష్ణ వ్రాసిన 'నర్తన కథ'ను సీరియల్‌గా ప్రచురించుతున్నాం. నృత్య శిక్షణ పొందేవారికేగాక ఈ విషయమై అనురక్తంగా వస్తున్న కథలు, గాథలు కూడా పాఠకులకు ఈ శీర్షికద్వారా తెలుస్తాయి.

ఒక చిన్న మాట

భారతదేశాన్ని కాలంకిందట నాగురించి భరతుడు అనే మహర్షి ఒక పెద్దపుస్తకం వ్రాశారు. అందులో నా చరిత్ర పూర్తిగా వర్ణించారు. అతనికిముందు కూడా కొందరు నాకథ వ్రాసినా భరతుడు వ్రాసిందే చాలా విపులంగా వుందని పండితులు అభిప్రాయపడుతారు. దానిపేరే నాట్యశాస్త్రము.

ఆ తరువాత నందికేశ్వరుడు అనే కళాపేత "అభినయ దర్పణం", "భరతార్థవం" అనే పేర్లతో నా చరిత్ర వ్రాశారు. భరతార్థవము చాలా పెద్ద గ్రంథమై పోయింది. అందువల్ల అందరికీ అందుబాటులో వుండేలా ఒక చిన్న గ్రంథముగా మరొక్కటి వ్రాశారు, ఈ కాలపు పాకెట్ డిక్షనరీలాగ. అదే "అభినయ దర్పణం" - ఈ గ్రంథము యెంత ముఖ్యమై పోయిందంటే - మన దేశంలో నాట్యం చేసేవారి కందరికీ, అది - హిందువులకు భగవద్గీత - నిక్కులకు గ్రంథసాహెబ్, మహమ్మదీయులకు — ఖురాను, క్రైస్తవులకు బైబిలు - అంత ముఖ్యమైంది. అందులో నాగురించి చిన్నచిన్న శ్లోకాల్లో ముద్దుగా వర్ణించేరు నందికేశుడు.

అటుపైన కొంతకాలానికి సారంగ దేవుడనే ఒక గొప్ప పండితుడు సంగీత రత్నాకరమనే పేరుతో నా చరిత్ర చాలా వివరంగా వ్రాశారు. అతడు దేవగిరి రాజుల ఆస్థానములో వుండేవాడు. దేవగిరి నేలిన యాదవ రాజులు ఆయనను పోషించారు. ఈ దేవగిరి నేలికాలంలో దౌలతాబాదు అని పిలువబడుతోంది. మహమ్మదీయులు ఆక్రమించి స్వాధీనం చేసుకున్న తరువాత పేరు మార్చారు. దేవగిరి-బారంగాబాదు పూరికి చాలా దగ్గరగా వుంటుంది. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అజంతా, ఎల్లోరా గుహలు దేవనగిరికి చాలా దగ్గరగా వున్నాయి. సారంగదేవుని కాలానికి మహమ్మదీయులు భారతదేశంలో కొన్ని ప్రాంతాలకు అధిపతులయ్యారు. అందువల్ల ఉత్తర దక్షిణ దేశాల్లో - నా స్వరూపం చాలా మార్పులు చెందింది. ఆ విషయాలన్నీ అతడు తక్కువగా వర్ణించాడు.

తెలుగుదేశంలో నాచరిత్ర వ్రాసిన వారిలో ముఖ్యులు - తాయప సేనాపతి, కొమరగిరి ప్రభువు - తాయప సేనాపతి - ఓరుగల్లు నేలిన కాకతీయుల రాజబంధువు. "నృత్తరత్నావళి" అనే పేరుతో నా చరిత్ర రచనచేశారు.

కొమరగిరి - కొండవీటినేలిన రెడ్డిరాజు "వసంత రాజకీయ"మనే పేరుతో వ్రాశారు, మీరి తరువాత చంద్రశేఖరుడనే కవి - 'భరతసార సంగ్రహ'మనే పేరుతో అన్ని గ్రంథాల్లోని ముఖ్యవిషయాలన్నింటినీ చేర్చి ఒక ముఖ్యమైన చిన్న పుస్తకంగా తయారు చేశారు. అదే "భరతసార సంగ్రహం". ఇది తెనుగుదేశంలో నాట్యం చేసేవారికి చాలా ఉపయోగపడింది.

వేల సంవత్సరాలనుండి యిలా ఎందరో మహానీయులు నాగురించి వ్రాసినా-అరవనలు పెద్ద పండితులకు ఉపయోగపడే పద్ధతిలోనే వున్నాయి. మీలాంటి బాలలు చదువుకొనే, చదివి అర్థం చేసుకొని, ఆచరణలోనికి తెచ్చే శులభశైలిలో లేవు.

ఎంతోకాలంనుండిఆలోచిస్తున్నా, అలాంటి గ్రంథం ఎవరిచేత వ్రాయిద్దామా అని. అలాంటి మీ అన్నయ్య నటరాజ రామకృష్ణ కనిపించారు. వారు ఇదివరకు మీకొరకు ప్రత్యేకంగా నాపై వ్రాసిన ఐదుగ్రంథాలు ధ్యానించి గుబెల్సు, నర్తనబాల, నర్తనసీమ, నర్తనభూమి, నర్తనపూజ చదివాను. వాటికి ఉత్తమ రచనలుగా భారతప్రభుత్వం ప్రథమ బహుమతులు గూడా యిచ్చింది. ఆ రచనా పద్ధతి నాకు నచ్చింది, నా చరిత్ర బాలల కర్థమయ్యే భాషలో, భావాల్తో, ఒక తమ్మని కథగా వ్రాయమని అడిగాను. నన్ను ఆరాధించే వారిలో అతడు గూడా ముఖ్యుడు. వెంటనే అంగీకరించాడు, కనుక నేనే యీ గ్రంథం మీ ముందు పెట్టగల్గుతున్నాను. నా గురించి నేను వ్రాయగల్గినయితరుల గురించి వ్రాయడం ఎంతసులభమో ఎవరిగురించి వారు వ్రాసుకోడం అంత కష్టం. అందుకే నా కథ నటరాజుగారి కలం ద్వారా నర్తనం సల్పుతుంది. దీనికి 'నర్తనకథ' అని నామకరణం చేశా.

బాలలూ! మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను, ఈ రోజున మీరు పసిబాలైనా కాబోయే భారతదేశ పౌరులు మీరే. దేశం యొక్క గొప్ప చరిత్రను సృష్టించేవారుమీరే. ప్రపంచంలో కల్లా సాంస్కృతికంగా యీ దేశం చాలాగొప్పది, భారతదేశం తన కళల ద్వారా, ధర్మ సందేశం ద్వారా ప్రపంచంలోని మానవుల హృదయాల నాకర్షించింది. సాంస్కృతికంగా ప్రపంచమంతా విస్తరించింది. అందులో 'భరతవిద్య'-నేను ప్రపంచంలో చాలాగొప్పగా చూడబడుతుంది - కనుక పూర్తిగా నా చరిత్రను మీరు చదవండి. అర్థం చేసుకోండి. అంతలో అగక అభ్యసించండి. ఆరాధించండి. ఆటుపైనాలోని విశిష్టతను ప్రపంచంలో ప్రచారం చేయండి—

ఇట్లు
భరతం

నర్తనకథ

తమ్ముళ్లూ, చెల్లాయిలూ

నాపేరు భరతం - అసలు నాపూర్తి పేరు ఏమిటో తెలుసా?

లాస్య తాండవ నాట్య నృత్య నృత్త అభినయ నర్తన భరతం - అబ్బో ఎంతపెద్ద పేరే అని మీకు చాలా నవ్వుగా వుందిగదూ?

మరిమీలో చాలామందికి!

శ్రీరామ గోపాలకృష్ణ. వీరవేంకట సత్యనారాయణ వరప్రసాదమూర్తి - అని యింకా యింకా ఎన్నో మన దేశంలో వున్న దేవుళ్ళందరి పేర్లూ కలిపిపెట్టుతారు తెలీదూ?

అవునికి పిలిచేది

'ప్రసాద్' అనో లేక 'సత్యం' అనో లేక అమ్మమ్మ ముద్దుగా పిలిచే పేరు.. బుజ్జీ-చిట్టీ, యివే నిలిచిపోతాయి.

అలాగే నా కింత పెద్ద పేరున్నా ఒక్కొక్కరు నన్ను ఒక్కోలా పిలుస్తారు.

లాస్యం అని కొందరు
నాట్యం అని మరికొందరు
నర్తనం అని కొందరు కవులు
భరతం అని కొందరు పండితులు- ఇలా వారి వారి అభిరుచుల్నిబట్టి నన్ను సంబోధిస్తారు.

ఒక చిన్న విషయం చెప్పుతాను.

పూర్వం దశరథమహారాజు బిడ్డలు లేక పోతే యజ్ఞము చేశారు. అటు తరువాత నలుగురు కుమారులు గల్గిన విషయం మీకు తెలియును గదూ—

వారికి ఏమి పేర్లుపెట్టాలా అని పెద్దల కొక సందేహం కల్గిందట-అందు పెద్దవాని పేరు పెట్టడంలో ముఖ్యంగా.

ఋషులందరూ దూరపుని ఆలోచించారు. విష్ణుస్వరూపము, శివస్వరూపము, రెండూ చేరివచ్చేలా ఒకపేరు పెట్టాలని - కాని అలాంటిపేరు ఒకటి వుంటేగదా సరే వారే సృష్టించడానికి నిశ్చయించారు.

"నారాయణ" - అనే విష్ణు నామములో నుండి "రా" అనే అక్షరం—

"నమశ్శివాయ" అనే శివ నామములో నుండి.

"మ" అనే అక్షరం-

యీ రెండు అక్షరాలను చేర్చి "రామ" అనే ఒక నూతన నామము సృష్టించారట.

అలాగే నాపేరు.

మనం వినేటటువంటి చూచేటటువంటి లలితకళలయొక్క స్వరూపాన్నీ అందులో యిమిడేటట్లుగా పెద్దలు కూర్చారు.

అంటే - ఏమిటనా మీ సందేహం?

"భరతం"

భ - అంటే భావము
ర - అంటే రాగము
త - అంటే తాళము

అన్నీ మొదటి అక్షరముల చేర్చి నాపేరు కూర్చారు.

భావము, రాగము, తాళము యీ మూడు ఎక్కడైతే కూడివుంటాయో అక్కడ నేనుంటా నన్నమాట. ఆ సంపూర్ణ కళా స్వరూపమే నేను.

"ఇదంతా ఏదో చాలా గజిబిజిగా వుంది. మాకేమీ అర్థంకావడంలేదు—" అంటారు మీరు, సహజమేగా - అన్ని విషయాలు మీకు అరటిపండు వలిచి చేతిలోపెట్టినట్లు ముద్దుగా చెప్పాలనే నా ఆత్మకథ ఆరంభించాను.

సృష్టిలో ఎక్కడ చూచినా నేనున్నాను. నేను లేనిది యీప్రపంచమేలేదు. సృష్టిలోని ఏనాదము విన్నా దానిలోనే ఇమిడి వున్నాను, ఏ కరలికలో చూచినా నేను కనిపిస్తాను.

ఇదేమిటి భరతంగారు తన గురించి యింత గొప్పగా చెప్పుకుంటున్నారు అని మీకు ఆశ్చర్యపోవచ్చు. అందుకే మిమ్మల్ని నా వెంట పెట్టుకొని ప్రపంచ సందర్శనం చేయిస్తాను. నా రూపాలన్నింటినీ చూపిస్తాను. అప్పుడు మీరే అంటారు. నాగురించి నేను ఎంత తక్కువగా మీకు చెప్పానని.

ముందుగా నా ఆత్మకథ రచనచేసిన రచయితలు వారి రచనలు గురించి వివరంగా చెప్పుతా.

భరతుడు; మన దేశం భారత దేశం. మన దేశంలో భరతుడనే పేరుతో ఎందరో ప్రఖ్యాత పురుషులు పుట్టారు. శ్రీరామచంద్రుని తమ్ములు: లక్ష్మణ, భరత శత్రుఘ్నుల్లో ఒకడైన భరతుడు; రాజఋషి విశ్వామిత్రుడూ, యింద్రలోక దేవ నర్తకి మేనకకుమార్తె అయిన - శకుంతల కుమారుడు భరతుడు. జడభరతుడు - యిలా యింకా యింకా ఎందరో వున్నారు. పేరు వేరు - నా చరిత్ర-నాట్యశాస్త్రం-అదే పేరుతో రచన చేసిన భరతుడు వేరు. ఈ భరతుడు - ఒక ఋషి-నన్ను చక్కగా ఆరాధించాడు. నా చరిత్రనుఎంతోకాలంకష్టపడితెలుసుకున్నాడు. 'నాట్యశాస్త్రం' అనే పేరుతో రచన చేశాడు.

ఈయనగురించి ఒకగాథ వుంది. తను రాసిన ప్రతివిషయం సరియైనదేకాదో తెలిసికోవానికి సంకల్పించాడు—అంత గొప్పవాని రచన విమర్శించే శక్తి ఎవరికుంది. ఆలోచించాడు-ఆలోచించాడు — ఆఖరికి తదుపుల తల్లి సరస్వతీదేవి భర్త బ్రహ్మదేవుడొక్కడే అంతటి సమర్థుడని నిశ్చయానికి వచ్చాడు. బ్రహ్మదేవుడు సత్యలోకంలో వుంటాడనీ ఈ ప్రపంచాన్ని సృష్టించినవాడనీ పూర్వులంటారు

ఆ శాస్త్రములోని విషయాలన్నింటినీ ఒక కథా రూపంలో అతనిముందు ప్రదర్శించాడు అదే 'అమృత మంథనం'—

ప్రపంచాన్ని రెండు తెగలుగా విభజించవచ్చును. అదే స్త్రీలూ, పురుషులు—

స్త్రీలు మాట్లాడినా, కంఠమెత్తి పాడినా, నడిచినా, కదిలినా, చూస్తానికి ఎంతో అందముగా వుంటుంది. ఆనందము కలిగిస్తుంది. అది వారి స్వభావము. దాన్నే శాస్త్రకారులు లాస్యం అంటారు.

ఇక పురుషులు - వారిమాట గంభీరంగా వుంటుంది. వారి నడక, కదలికా అన్నీ పుష్టంగా వుంటాయి. అది వారి స్వభావము. దాన్నే 'తాండవం' అంటారు.

ఈ 'అమృత మంథనం' కథ బ్రహ్మముందు ఎవరు చేశారనుకున్నారు? మీరెవరో కాదు - భరతుని నూర్గురు కొడుకులే ప్రదర్శించారు: వారు తండ్రికంగ్గ కొడుకులే. ఎంతో కష్టపడి - ఎంతోకాలం అభ్యాసం చేసి - ప్రదర్శనం చేసినారు. అని గంభీర భావాలతో నిండి వుండడంవల్ల చూడడానికి-అంతగా ఆనందం కలిగించలేదు. ఆలోచించాడు బ్రహ్మదేవుడు. దీనికి 'కారణమేమిటా'- అని. అతనికి అర్థమైంది ఆఖరికి. ఆకారణం - ఆడవారు ఆ అటలోలేరు. పూర్తిగా ఆనందము కలిగించడానికి ఆడవారి ఆట పాట కూడా అవసరమని అతనికి తోచింది - కాని అందరు ఆడవారూ పనికి వస్తారా? పనికిరారు.

అందముగా వుండాలి. ఆడటానికి అనుకూలమైన శరీరము కలిగి వుండాలి, తమ్మని కంఠముండాలి. యిన్నీవున్నవాడుదొరకాలిగా. అందుకే బ్రహ్మదేవుడు కొందరిని ప్రత్యేకంగా సృష్టించాడు. వారే అప్సరలు, వారు ప్రపంచంలోనికి వచ్చిన తరువాత అన్ని విభములైన రూపాల్ని కళాకారులు కనుల పైకుంతంలా ప్రదర్శింప గలిగారు.

భరత మహర్షి కొడుకులుగూడా భరతులని పిలువబడ్డారు. అంతేగాక అతడు వ్రాసిన నా చరిత్రను ఆరాధించిన ప్రతి ఒక్కడు భరతుడు అని పిలువబడినారు- వీరినే బహురూపులనిగూడా అంటారు- అంటే వారి నిజరూపాన్ని మరుగుపరచి అనేక రూపాల్ని ధరించే శక్తి గలిగినవారని అర్థము. మరియు నర్తకి, నర్తకుడు, నటుడు, నాట్యాచార్యుడు అనిగూడా పిలుస్తారు.—

నన్ను ఆరాధించే స్త్రీలు నర్తకిను లనబడుతారు. నన్ను ప్రదర్శించే పురుషులు నర్తకు లనబడుతారు. నన్ను ఆరాధించుటలో సహాయపడువాడు నటుడు. నన్ను ఆరాధించే వారికి శిక్షణ లిచ్చేవాడే ఆచార్యుడు.

ఈ విధంగా భరతుడు-నాట్య శాస్త్రాన్ని రచించడమే గాక - నా చరిత్ర ప్రచారానికి అప్సరల సృష్టికి కూడా కారణమయ్యాడు- ఈ భరతుడు వ్రాసినదే 'నాట్యశాస్త్రము'

అలంకరణ

— బి. కె. విజ్ఞప్త

ప్రబంధ సాహిత్యం

(రేపటి తరువాయి)

త్సవాలకి దూరాలనుంచీ, దగ్గరనుంచీ, ఎంత రెండరో తపులు వచ్చేవారు. పగలంతా వారి కవితాగోష్ఠులతో సరళంచిపోయేవారు. రాయలవారు, రాత్రిపూట అంతఃపురవధూపరిహాససమయంలో ఆనాటికావ్య స్మృతులు మనోగతం కావడంతో రాయలవారి శరీరం గగుర్పొడవడం. అంతఃపుర వధువు ఖండితనాయికగా చండిక రూపం ధరించడం అప్పుడా మెను సానునయ వాక్కులతో వారు స్వాధీన పతికగను చేసుకోవడం ఇవీ ఈ పద్యంలో ప్రతిపాద్యాలు.

పారిజాతాపహరణం.

ముక్కుతిమ్మనార్యుడు ముద్దు పలుకులను మూటగట్టుకున్న ప్రబంధం పారిజాతాపహరణం. ఇందులో శృంగారమూ, వీరమూ ప్రధానరసాలు, రెండూ కూడా కథానాయక సత్వభావులోనే నిక్షిప్తం కావడం ఒక విశేషం. "లతాంతాయుధకన్న తండ్రి శరమ చ్చో వామపాదంబునన్ బొలగంద్రోసి లతాంగి" అన్న పద్యంలో యీ రెండురసాలూ ఉన్నాయనిమాట వాస్తవ మనుకుంటాం. ఇందులో ఏమీ అనౌచిత్యం లేదని చెప్పడానికో అన్నట్టు "సేరలుకం జెందిన యట్టి రాంతలు చిరవ్యాపారముల్ నేర్తురే" అని అతని పాదంలో ఒక అర్థాంతర వ్యాసంలో కవి సాధించిన సమర్థింపు సమంజసంగా వుంది. అయితే నారదుడిచేత సత్యభామలో "ఆశీలాలకు నీవు నీ పతి రహస్య క్రీడ వర్తించువేళ..." అంటూ అనిపించిన మాటలు ఎంతవరకు ఉచితం అని ఈనాడు మనం మధనపడవచ్చుగాని ఇంతకుముందు నేను మనవి చేసినట్లు ఆ కాలపువారీ రచనా మర్యాదను అమోదించారనే చెప్పుకోవాలి.

ప్రవరాఖ్యుడు

మరొక్కసారి మళ్ళీ మను చరిత్రవైపు మరలుదాం. - కూకటుల్ కొలిచి చేసిన కూరిమి సోమిదమ్మ-ప్రవరాఖ్యుని భార్య. వాని దక్కుదనము పైరాగ్యమున్ జేసి కాంక్షజేయు వారకామినులంట భోగ బాహ్యమయ్యె. పూచిన సంపెంగ పొలువు మధుకరాంగనలకు బోరె-అని ముందునాటే పెద్దన ప్రవరుని స్వభావాన్ని పేర్కొన్నారు. అందు చేతనే దేవవేశ్య ఎదురుగా నిలిచిన - ఒడల్ తిరమే చెప్పుకుమిట్టి తుచ్ఛసుఖముల్ మీ సాలసైతేనియల్ - అనగలిగాడు ప్రవరాఖ్యుడు. మనుచరిత్ర ద్వితీయ శ్వాసం యావత్తూ ఒక నాటకీయ ధోరణిలో నడుస్తుంది. వరూధినిని చూడగానే ప్రవరుడు-ఎద్దెతెవీవు భీతహరిణేక్షణ!—అని పలుకరిస్తాడు. ప్రవరుని వంటివారు ఒక పరాయిస్త్రీని భీతహరిణేక్షణ అని సంబోధిస్తాడా అని కొందరి సందేహం ఎందుకు కూడదు? అతని మనస్సులో ఏకల్మషమూ లేదు, ఇక్కడ నుండి ఇంచికిపోవడం ఎలాగా అన్నదొక్కటే అతని చింత. అందుకేఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ ఆ ప్రశ్న వేశాడు.

వరూధిని స్వభావ చిత్రణ

తర్వాతి కథ ప్రబంధ పాఠకులందరికీ తెలిసిందే. ఈ ఘట్టంలోని ఒక్క పద్యం మాత్రం యిక్కడ పుటంకిస్తాను. వరూధిని అంటుంది.

సర్వోపనిత్రిన్న సారంగనాభికా
హృతమై పి సాశిం చు మృగమదంబు
కసటులో బీరెండో కరగి కర్పూర నంటి
గమగమ వలచు బొక్కపు జవాది
పారలెత్తి మనసార తరుపుల తనుదాన
దొరగిన వచ్చకప్పురపు నిర్యాసు
గొజ్జంగిపూబొదల్ గురియంగ నటికంపు

దొనల నిండినయట్టి తుహినజలము
వివిధ కుసుమకరంబు దివిజతరుజ
ప్పుదులవసన ఫలాసవామేయరత్న
భూషణంబులు గల విందుభోగవుడ
వయి రమింపుము నమగూడి యనుదినంబు.

నెన్నార్ హృదయుంగల సందేహ ప్రాణులదగొచ్చు - ఏ ఆడదైనా, ఎంత వేశ్యదైనా ఇలా బరితెగిపోతుందా - అని. వీరు విధించే నిషేధాలకు ఏప్రబంధ నాయికా పరిమితం కాదు. ఉబుచి ఆజ్ఞనుజ్ఞీ ఎత్తుకపోయింది. ఉష అనిరుద్ధుణ్ణి తన అంతఃపురంలోనికి రావించుకుంది. తార సాధిరారంగా చంద్రుణ్ణి స్వాధీనంచేసుకుంది. ఇవికొన్నిఉదాహరణలు మాత్రమే. వరూధిని ప్రవరాఖ్యుల నాటకీయ ఘట్టం-హా శ్రీహరీ యంచున్ బ్రాహ్మణుడోర మోమిడి తడియాంసవ్యయంబంటి పామ్మంచు-ద్రోయడంతో పతాకస్థాయిఅందుకుంటుంది. ఆతర్వాత విప్రలంభ శృంగారం, ప్రబంధాలలో విధిగా వుండవలసిన చంద్రోపాలంభనంపన్నభోపాలంభనంఇత్యాదులన్నీ యీ ఘట్టంలోనే వస్తాయి. ఇవి మను చరిత్రలోకంటె మనుచరిత్రలో శ్లేషయమక కావ్యనే కాలంబాలాలలో గరిష్ఠంగా పరిష్ఠంగా బలిష్ఠంగా ప్రత్యక్షమై ఆ తర్వాత అసంఖ్యాకంగా వచ్చిన పిల్ల మనుచరిత్రలకు మార్గదర్శక మవుతాయి. అయితే మనుచరిత్రలోని - ఎంత తపంబుచేసి జనియించిరో కోయిలమ ర్త్యభామినుల్ - అనే పద్యమూ, వాలారుంగోన గోళ్ళ వీ వలసతన్ వాయింపుచో నాటకున్ మేళంబైన విపంచి - అన్న పద్యమూ, పెద్దనార్యుని సున్నితమూ, స్వతంత్రమూ అయిన భావనకూ, కల్పనకూ ప్రతినిధులుగా నిలుస్తాయి.

ప్రబంధాలకు పారడీ

మన ప్రబంధ కవులు శృంగారాన్ని తృతీయ పురుషార్థ సాధకంగా పరిగణించారు. అది కొంచెం కష్టతో వచ్చిగా ఉంటుందేమోకాని మోటుగా ఉండదు. మరి చంద్రరేఖా విలాసంహాస్యమేమిటని కొందరడగవచ్చు. దాని తరగతి వేరు. అది ప్రబంధాలన్నిటికీ పేరడీ అని చెప్పాలి. కూచిమంచి జగ్గకవి మొదట్లో - చంద్రరేఖా విలాసం - అనే ప్రబంధం వ్రాయకోయాడనీ, తర్వాత నీలభూపతిమీద ఒక్కుమండి - విలాపం - వ్రాశాడని అంటారు. శృంగారాన్ని అపహాస్యంగా చిత్రించిన ప్రబంధంగా దాన్ని పేర్కొనాలి.

తక్కువ వ్యవధిలో ముగియవలసిన ఈ ప్రసంగం అసమగ్రంగా ఉందని నాకు తెలుసు. సుగాత్రికాలసుల కథను పరిచయిస్తే అనపర్యంగా కూడా ఉంటుంది. అందుచేత ఆ కథ నిక్కడ జ్ఞాపకం చేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

(వాణీ, సౌజన్యంతో.)

చతుర్థ ప్రణాళిక బండారం

(శివ పేజీ తరువాయి)

క్రమ పరిణామాల వెల్లువవలో, ఆర్థికాభివృద్ధి ప్రభావంతో అది పరివర్తన గావించ బడుతుంది." అని ప్రణాళిక ముసాయిదా చెబుతోంది.

ఎవరికి లాభకరం

పాతనిర్మాణం వాస్తవంగా కూల్చబడలేదు, అది మార్పుచేయబడింది. ఆమార్పు ఏవిధంగా? "ఆర్థికశక్తి వృద్ధి ప్రభావం" వల్ల లాభపడిన సామాజిక వర్గాలేవి? కనీసం అసమానతలు తగ్గించబడ్డాయా? కనీసం రాజకీయంగా ఆర్థికంగా ప్రజాతంత్ర సమాజం ఆవిర్భవించే దశలోనైనా ఉన్నదా?

"దోషరహిత జాతీయ లక్ష్యమే గాకుండా క్రియాత్మకశక్తికూడా" అనిచెప్పే పెద్దపెద్ద కబుర్లు, వ్యవసాయంలో పరిశ్రమల్లో ఆర్థికశక్తి కేంద్రీకరణ త్వరగా పెరుగుతోందన్న వాస్తవాన్ని దాచలేవు.

"గుప్తధనం" అనే చీడు పట్టిన కుటుపును, కాన్సర్‌లాంటి అవినీతినీ అది దాచలేదు, మార్చుటతినే దారిద్ర్యం, గొప్పవారేవారా కాలరాయబడిన పనసహాప్రజలలో అధిక సంఖ్యాకులకు భద్రత లేమి, ఈ అసహ్యకర దృశ్యాన్ని అది దాచలేదు.

భారతదేశ ఆర్థికాభివృద్ధిలో ఇది కీలకమైన అటంకం, ఈ అవరోధాన్ని తొలగించడంలో విజయం సాధించితేతప్ప, దారిద్ర్యం, అభివృద్ధికి అటంకం అనే ఈ రెంటికి తూటుపొడవలేం.

ఈ రంగంలోనే భారతదేశంలోని ప్రజాతంత్ర శక్తులన్నీ కేంద్రీకరించవలసియుంటుంది; పెద్ద దెబ్బగొట్టి అర్థికాభివృద్ధినీ ప్రముఖ సామాజిక హక్కునూ తీసుకు వచ్చే విజయాలను సాధించవలసియుంటుంది.

ఈ విషయంలో ప్రణాళిక ముసాయిదా చెప్పేదేమిటి? క్షమాపణలు, పెద్దపెద్దకబుర్లు కుటుంబనియంత్రణ,సురిన్ని సూపర్‌బజార్లు, కతినాత్ములైన ధనికులహృదయపరివర్తనం. వగైరా వగైరా అది సూచించే పరిష్కార మార్గాలు.

సిగ్గు లేకుండా ఈ క్రింది విషయాన్ని అది చెప్పుకోగల్గుతుంది

"ఆదాయ వ్యత్యాసాలను, ఆస్తి వ్యత్యాసాలను తగ్గించే విషయంలో మన ప్రయత్నాలు బలహీనంగానూ, మందకొడిగానూ సాగాయి. అసమానతలకు మూలం ఆస్తి పాస్తులు యాజమాన్యంలో వున్న విస్తార విభేదాలే.

"అసమానతలను నిరోధించడానికి ఉపయోగించిన కొన్ని సాధనాలివి :

"సంపదపన్ను, బహుమతి పన్ను, మరణ సుంకం, గుత్త వ్యాపారసంస్థల నిరోధక చర్యలూను అనుచేయడం. ఆర్థిక బలం కేంద్రీకరింప బడకుండా నిరోధించడం, మేనేజింగ్ ఏజెన్సీలను రద్దు చేయడం.

"ఆదాయంలో వ్యత్యాసాలు ఉత్పత్తి సాధనాల్నిబట్టి ఉండాలిగాని పుట్టుకవల్లనో ఆస్తి, హక్కులవల్లనో కాదని మనమాశించిన లక్ష్యం - పట్టణ, పారిశ్రామిక ఆస్తులను పరిమితం చేసేంతవరకు, తుదించేవరకు మాత్రమే ఆచరణలో పెట్టబడింది,"

"బలహీనంగా, మందకొడి తనంగా" అని చెప్పే మాటలు పూర్తిగా తప్పు మాటలే. కావాలని, బుద్ధిపూర్వకంగా ప్రభుత్వ విధానం "ఆస్తి యాజమాన్యం విషయంలో తేడాలను" ప్రోత్సహించింది. మహలనోబిస్ కమిటీ, గుత్త వ్యాపార సంస్థల విచారణసంఘం, రిజర్వుబ్యాంక్ గ్రామీణ ఆస్తిని గురించి దుణాల పరపతి గురించి చేసిన పరిశీలన, సంప్రదాయ వ్యవసాయ పద్ధతి గురించి లాడ్జిస్కి నివేదిక - ఇవన్నీ దీనినే నిరూపించుతున్నాయి.

ఇందుకు మరొక ఉదాహరణగా మూడవ ప్రణాళికలో పన్నుల వివరాలను తీసుకొందాం. అదనపు పన్నులద్వారా కేంద్రానికి 2042 కోట్ల రూపాయలు లభించాయి. ఇందులో ఎగ్జైజు సుంకాలు రు 1020 కోట్లు అంటే 50 శాతం అన్న మాట. అసమానతలను ఎక్కువ చేయడానికి ఇది ఖచ్చితమైన మార్గమే.

సంపదపన్నులు, వ్యయం పన్నులు, బహుమతి పన్నులు, మరణసుంకాలు ఇవన్నీ కలిసి మరో రు. 10 కోట్లు లభించాయి. ఇవి రెండూ కలిసి మొత్తంలో 10 శాతంమాత్రమే అంటే ఇది చాలాకొద్ది నిష్పత్తియే.

అలాగే రాష్ట్రాలలో కూడా మామూలు అమ్మకం పన్నులద్వారా రు. 157 కోట్లు, ఎగ్జైజు సుంకాలవల్ల రు. 6 కోట్లురాగా మోటారు వాహనాలపైన, ప్రయాణీకుల వస్తువుల వాహనాలపై పన్నులద్వారా రు. 93 కోట్లు వచ్చాయి. వ్యవసాయపన్నుల ద్వారా 5 ఏండ్లలో రు. 7 కోట్లు వచ్చాయి.

పాత విధానాలను మార్చుకొనే పథకాలు కన్పడటంలేదు

"పరికొంత కార్యాచరణకు ఇంకా అవకాశమున్న"దని, "కొత్త తర్కలు, విధించిన పన్నుల విషయంలోమరింత సమర్థవంతమైన పరిపాలన" ఈ రెండింటి విషయంలో పన్నుల వ్యవస్థలోని ఈ భాగం ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాటలు చెప్పడం తప్ప, గతంలోని వినాశకర ధోరణిని తిరోముఖం పట్టించి, సూతన ధోరణిని ప్రవేశపెట్టే నిర్దిష్ట ప్రతిపాదన లేవీ అసలు లేవు.

అలాగే భూ సంస్కరణల గురించి, "దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఎక్కువ భాగాలలో మూలవాణీ పాలు పద్ధతిపై వ్యవసాయం చేయబడుతూంది. బహిరంగా భూమిని పదులు కొంటున్నారనే పేరుతో భూమినుండి కౌలుదార్లు తరిమివేయ బడుతున్నారు, న్యాయమైన కౌలురేట్లు అన్ని సందర్భాలలో సమర్థవంతంగా అమలు పరచబడటలేదు. భిన్నగరిష్ఠ పరిమితిని అందరూ ఎరిగిన అనేక పద్ధతులద్వారా ఎగగొట్టారు. అన్యాక్రాంతాలు, పంచుకోటాలు ముదలైన పద్ధతు లవలంబించారు. భూమి లేనివారికి భూమిని పంచుదామంటే తీరా అక్కడ మిగిలింది చాలా తక్కువ."

"భూసంస్కరణలు, వ్యవసాయాభివృద్ధి పథకానికి సంబంధించినవి కాని ఇతర విషయాలన్నట్లుగా తరచుగా భావించడం జరిగింది. ఆ సంస్కరణలను వేదుగా అమలుపరచబడ్డాయి" అని కూడా. అంగీకరించబడింది.

"భూసంస్కరణలు వ్యవసాయాభివృద్ధి కార్యక్రమంలో ఒక భాగమనే విషయాన్ని నొక్కి చెప్పవలసియుంటుంది. ఎందువల్ల నంటే అది స్వంతంగా వ్యవసాయం చేయడానికి సహాయ పడుతుంది, వ్యవసాయ వ్యవస్థలోని లోపాలనుండి తలయెత్తే ముఖ్యమైన అవరోధాన్ని ఈ భూసంస్కరణలు తొలగించుతాయి" అనికూడా అంగీకరించబడింది.

సూచనలు పుష్కలంగా చేశారు. అని: కౌలుదార్ల భూమి లెక్కలు తీయడం, కౌలుదార్లకు తగిన రక్షణ, కౌలుదార్ల భూములను తిరిగి యజమానులు ఆక్రమించే హక్కును రద్దు చేయడం, "బహిరంగా" భూమిని పదులు కొంటున్నట్లు చేసే "తప్పుడు" ప్రకటనలను లేక వ్రాతలను గురించి తగువర్తనకోవడం- మొదలైన సవరణలు, ప్రజా నాయకులకో ఉన్నతస్థాయిలోనున్నా ఒక దారిని తెలకొల్పాలనేది ముఖ్యమైన సూచన.

వెనకటి విధానాన్ని మార్చింపవలసిన అవసరం, పని చేసే రైతుల కమిటీల అవసరం, రైతు ప్రతినిధులతో కూడిన భూమి పరిష్కార సంఘాలు, భూమి కమతం కనీసానికి ప్రాతిపదికగా వ్యక్తిగత వ్యవసాయం గురించి సరియైన నిర్వచనం - ఇవన్నీ కూడా వదలివేయబడ్డాయి.

పరిశ్రమల రంగాన్ని గురించి కూడా ఏదో మామూలుగా ప్రస్తావించడం సంభవించింది. ప్రణాళికల మూలంగా దేశంలో తలెత్తిన ఉత్పత్తికి అందుబాటులో వుండే ధనంలో పరిశ్రమల రంగం వంతు 1950-51 లో 15 శాతం నుండి 1965-66 లో 35 శాతానికి పెరిగిందని చెప్పారు.

పరిశ్రమల రంగ పాత్ర

నాల్గవ ప్రణాళికలో పరిశ్రమల రంగం మొత్తం పెట్టుబడిలో 64 శాతం పెట్టాలని అంచనా మూడవ ప్రణాళికలో ఇది 61 శాతం మాత్రమే, తిరిగి ఉత్పత్తికి అందుబాటులో ఉండే జాతీయ సంపదలో పరిశ్రమల రంగం వంతు 43 శాతానికి పెరుగుతుందని అంచనా. అంటే 5 ఏండ్లలో 8 శాతం అన్న మాట.

సంఘటిత పరిశ్రమలు, గనులు అనే ముఖ్యరంగంలో, ప్రభుత్వరంగం పెట్టుబడి 3543 కోట్లుకు చేరుతుందని అంచనా. ప్రైవేటురంగంలోపెట్టుబడి రు. 2650కోట్లు. ప్రభుత్వరంగ పెట్టుబడి నిష్పత్తి 57 శాతం వుంటుంది. ఈ పెట్టుబడి నిష్పత్తి రెండవ ప్రణాళికలో 55 శాతం మూడవ ప్రణాళికలో 57 శాతం వుంది.

అత్యంత లాభదాయకమైన పారిశ్రామిక రంగాలలో, ప్రయివేటు రంగానికి అత్యధిక ప్రాబల్యంగల భాగం ఇవ్వబడింది. వాడకం వస్తువుల రంగంలో ప్రయివేటు రంగానికి రు 640 కోట్లు కేటాయించగా ప్రభుత్వ రంగానికి రు 82 కోట్లు మాత్రమే కేటాయించబడింది.

మధ్యరకం వస్తువుల విషయంలో ప్రయివేటు రంగానికి రు 640 కోట్లు ప్రభుత్వ రంగానికి రు 310 కోట్లు కేటాయించబడ్డాయి. యంత్ర సామగ్రి, యింజనీరింగ్ పరిశ్రమలలో ప్రయివేటు రంగానికి రు 450 కో